క్లుప్తంగా

ఎరువుల దుకాణాల తనిఖీ



సారవకోటలోని ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

సారవకోట: మండలంలోని సారవకోట, అలుదు గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీ చేపట్టారు. రికార్డుల మేరకు నిల్వలు ఉన్నాయా, లేదా, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారా, తదితర విషయాలను పరిశీలించారు. విజిలెన్స్ సీఐ డి.వి.వి.సతీష్‌కుమార్, ఏఓ కె.సి.హెచ్.వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్డెన్ సెర్చ్



వివరాలు సేకరిస్తున్న ఎస్‌ఐ హైమావతి, సిబ్బంది

సరుబుజ్జిలి: గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు నివాసం ఉన్నా.. సంచరిస్తున్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్‌ఐ బెండి హైమావతి సూచించారు. మండలంలోని వెన్నెలవలస గ్రామంలో గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను వినియోగించడం నేరమన్నారు. నిషేధిత మత్తు పదార్థాలతో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

101 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రోజా

బూర్జ: మండలంలోని కొమ్మువలస, చీడివలస గ్రామాల్లో గుత్తావల్లి పీహెచ్‌సీ వైద్యురాలు పి.రోజా, డాక్టర్ ఎం.సతీష్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. సంచార చికిత్స కార్యక్రమంలో భాగంగా 101 మందికి వైద్య పరీక్షలు చేపట్టి, అవసరమైనవారికి ఉచితంగా మందులు అందజేశారు. దీర్ఘకాలిక రోగులు, జ్వరబాధితులు, గర్భిణులు, బాలింతలకు తనిఖీలు నిర్వహించి సూచనలు చేశారు. వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి వాణి

పాతపట్నం: చట్టాలపై అవగాహన పెంచుకోవాలని నరసన్నపేట సివిల్ జడ్జి, పాతపట్నం ఇన్‌చార్జి జడ్జి ఎస్.వాణి సూచించారు. మండలంలోని కాగువాడలో గల ఏపీ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. బాల్య వివాహాలపై, బాలికల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు భయపడకుండా స్పందించి ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు. ఎస్‌ఐ బి.లావణ్య, ప్రిన్సిపాల్ జి.శ్రీరాములు, సర్పంచ్ నల్లి రాజారావు, బార్ సెక్రటరీ ఎం.రమణ, న్యాయవాదులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వారపు సంత ప్రారంభం



వారపు సంతను ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీఓ

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్-3 ఆర్‌ఆర్ కాలనీ పంచాయతీలో నాబార్డు ఆర్థిక సాయంతో నిర్మించిన వారపు సంత భవనాలను సీతంపేట ఐటీడీఏ పీఓ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ గురువారం ప్రారంభించారు. సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ వారపు సంతను గిరిజనులు, గిరిజనేతర రైతులు వినియోగించుకోవాలన్నారు. సంతల ద్వారా పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎంతో మంది ఉపాధి పొందవచ్చన్నారు. ఇటువంటి సంతల ద్వారా పంచాయతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని నాబార్డు డీడీఎం రమేష్‌కృష్ణ అన్నారు. సంత అభివృద్ధికి మరింత సహాయం అందిస్తామన్నారు. ఎంపీడీఓ నీరజ, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

ఆమదాలవలస: మండలంలోని తోటాడ గ్రామ శివాలయం పక్కన జూదం ఆడుతున్నట్లు ఐదుగురుని గురువారం పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ ఎస్.బాలరాజు తెలిపారు. సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.1,280 స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



హిరమండలం: సుభలయలోని దేవాంగుల వీధిలో మట్టి గణతి



హిరమండలం: మోనింగి వీధిలో శివపార్వతుల నడుమ గణపతి



సారవకోట: చీడిపూడిలో వినాయక విగ్రహం



నరసన్నపేట: సత్యవరంలో వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు



మెళియాపుట్టి: మెళియాపుట్టిలోని కుమ్మరివీధిలో..

ఏకదంతాయ.. వక్రతుండాయ..

ఊరూ..వాడా ఒకటే సందడి. చిన్నారుల నుంచి పెద్దల వరకు బుధవారం ఇళ్లల్లో భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించారు. చేసే ప్రతీ పనిలోనూ విఘ్నాలు తొలగించి విజయాలను సిద్ధించాలని మనసారా కోరుతూ స్వామివారిని పూజించారు. పాతపట్నం, ఆమదాలవలస, నరసన్నపేట నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోనూ గణపతి మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. విభిన్న రూపాల్లో గణనాథుని విగ్రహాలను నెలకొల్పారు. - సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: శ్రీముఖలింగంలోని సాక్షి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు




పాతపట్నం: ప్రశాంతనగర్-3లో వినాయకుడుని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: నరసన్నపేట పట్టణంలోని మారుతీనగర్‌లో..



ఆమదాలవలస: మెట్టక్కివలస యూత్ ఆధ్వర్యంలో..



కొత్తూరు: పదాల వీధిలో వినాయక మండపం వద్ద విద్యుత్ దీపాలు



బూర్జ: పెద్దపేట ఆర్ట్స్ సంస్థ ఆవరణలో..



పాతపట్నం: కోటగుడి కాలనీలో..



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో అయోధ్యరాముని రూపంలో..



మెళియాపుట్టి: గొప్పిలిలో ఆకుట్టుకున్న వినాయకుడు



పాతపట్నం: దువ్వారివీధిలోని ఆలయంలో అయోధ్య బాలరాముని రూపంలో..

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం



క్యూఆర్ కోడ్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించారు. కొత్తూరు మండలంలోని ఓండ్రుజోల గ్రామంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి క్యూఆర్ కోడ్‌ను అందించారు. ప్రజలకు సీఎం చంద్రబాబు చేసిన మోసాలను వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు గండివలస ఆనందరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకులు నిమ్మగడ్డ కృష్ణ, నాగేంద్ర, వనము లక్ష్మీనారాయణ, తిర్లంగి కృష్ణమోహన్, అడపాక శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఐదు ఉద్యోగాలకు ఎంపిక



రాధాకుమారి

సరుబుజ్జిలి: మండలంలోని మతలబుపేట గ్రామానికి చెందిన చింతాడ రాధాకుమారి ఐదు విభాగాల్లో ఉపాధ్యాయ పోస్టులకు ఒకేసారి ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న మక్కువతో గ్రామ సచివాలయం మహిళా పోలీస్ ఉద్యోగంలో చేరిన కొద్దిరోజులకే రాజీనామా చేసి డీఎస్సీ కోచింగ్ తీసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో ఎస్జీటీ విభాగంలో చిత్తూరు జిల్లా నుంచి 14వ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ తెలుగు 23వ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ సోషల్ 39వ ర్యాంకు, టీజీటీ సోషల్ విభాగంలో 77వ ర్యాంకు, టీజీటీ తెలుగులో 113వ ర్యాంకు సాధించారు. ఈమె భర్త కె.ఎల్.నాయుడు ఎల్‌ఐసీ ఏజెంట్‌గా పని చేస్తున్నారు. భర్త ప్రోత్సాహంతోనే ఉద్యోగాలను సాధించినట్లు రాధాకుమారి తెలిపారు.

నిలిచిన రాకపోకలు



లోలెవల్ వంతెన వద్ద ఆగిపోయిన గ్రామస్తులు

మెళియాపుట్టి: ప్రతీ ఏడాది వర్షా కాలం వచ్చిందంటే గోకర్ణపురం గ్రామస్తులకు అన్నీ సమస్యలే పలకరిస్తాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒడిశా పైభాగంలోని రాధాసాగంరంలో నీటిమట్టం పెరిగింది. గోకర్ణపురం గ్రామానికి వెళ్లే లోలెవల్ వంతెన పైనుంచి వరదనీరు బుధవారం సాయంత్రం నుంచి ఉధృతంగా ప్రవహిస్తూ ఉండటంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. గతంలో కొంత మంది కొట్టుకుపోయిన, మృతిచెందిన సంఘటనలు తలచుకుని రహదారిని దాటడానికి సాహసించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. వంతెన మంజూరైనా పనులు ప్రారంభించలేదు. వెంటనే వంతెన పనులు ప్రానంభించాలని దుప్పల పూర్ణచంద్రుడుతోపాటు గ్రామప్రజలు కోరుతున్నారు.

మురుగునీరు నిల్వ..



ఇటీవల కురిసిన వర్షాలకు నగిరికటకం వీధుల్లో వరదనీరు, మురుగునీరు నిల్వ ఉంది. దోమలతో అవస్థలు పడుతున్నామని సర్పంచ్ లీలావతి, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో ఏ పని చేద్దామన్నా స్థానిక టీడీపీ నాయకులు అడ్డుతుగులుతున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలస్థాయి అధికారులు స్పందించి పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్, గ్రామస్తులు కోరుతున్నారు. - జలుమూరు

బోరు బాగుచేయరూ..



ఈ చిత్రం బూర్జ మండలంలోని తోటవాడ పంచాయతీ కొమ్మువలస ప్రాథమిక పాఠశాలలో పాడైన చేతి పంపు. ఈ బోరు మరమ్మతులకు గురై చాలా రోజులైంది. దీంతో పక్కనే ఉన్న బావి నీటిని వినియోగిన్నారు. బావిలో మోటారు వేసి పాఠశాల అవసరాలకు వినియోగిస్తున్నారు. విద్యుత్ లేని సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే బోరును బాగు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - బూర్జ

నీట మునిగిన పంట పొలాలు



పాతపట్నం: బూరగాం సమీపంలో నీటమునిగిన వరి పంట పొలాలు

నరసన్నపేట: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు వరి పంట పొలాలు నీట మునిగాయి. సుందరాపురం, చిక్కాలవలస, మామిడివలసల్లో నీట మునిగిన పొలాలను తహసీల్దార్ టి.సత్యనారాయణ, ఏఓ సూర్యకుమారి గురువారం రైల్వే ట్రాక్‌పై నుంచి పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో నీరు తగ్గే అవకాశాలు ఉన్నాయని తహసీల్దార్ అన్నారు. మళ్లీ వచ్చి పరిశీలించి అధికారులకు నివేదిక ఇస్తామని ఏఓ తెలిపారు.



నరసన్నపేట: చిక్కాలవలస వద్ద రైల్వే ట్రాక్ పైనుంచి పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

ఉధృతంగా గెడ్డలు..

పాతపట్నం: మండలంలోని గుమ్మగెడ్డ, పొగడవల్లి గెడ్డలు ఉధృతంగా పారుతున్నాయి. మరో రెండు రోజులు వర్షం కురిస్తే పంట పొలాల్లో నీరు నిల్వ ఉండి కుళ్లిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. సింగుపురం, లాబర, కొరసవాడ, బోరుభద్ర, కాగువాడ, పెద్దలోగిడి, చిన్నమల్లిపురం, బూరగాం, గొపాలపురం తదితర గ్రామాల్లో వరి పంట పొలాలు నీట మునిగాయి.

అన్నదాత ఆందోళన..

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస రూరల్ మండల పరిధిలో కనుగులవలస, కొర్లకోట, చీమలవలస, కొత్తవలస, కుద్దిరాం తదితర గ్రామాల్లో వరి పంటలు నీట మునిగి కుళ్లిపోయాయి. వరి వెదలు తొలి దశలో ఇటువంటి ముంపు రావటంతో తీవ్ర నష్టం తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు.



ఆమదాలవలస రూరల్: కనుగులవలస వద్ద నీట మునిగిన వరి పంట పొలాలు

చెరువుకాదు.. రోడ్డే..



వర్షా కాలం వచ్చిందంటే ఆమదాలవలస మండలంలోని దూసి రైల్వే స్టేషన్‌కు ప్రయాణికులు చేరుకోవటానికి నానా యాతన పడుతున్నారు. రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు ఏకైక మార్గం ఇదే. చిన్నపాటి వర్షానికి కూడా రహదారిపై నీరుచేరుతుంది. ప్రధాన మార్గం దూసి పంచాయతీ పరిధిలో ఉంది. పంచాయతీ అధికారులు పూర్తిస్థాయిలో రహదారి ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇటు పంచాయతీ, అటు రైల్వే అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణం చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. - ఆమదాలవలస రూరల్

పరామర్శ..

సారవకోట: మండలంలోని కుమ్మరిగుంట గ్రామానికి చెందిన పాగోటి రాములు భార్య ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ గురువారం పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పరామర్శించిన వారిలో డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్ శంకర్ బాబు, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందరరావు, చిన్నాల లక్ష్మీనారాయణ, రావాడ శ్రీనివాసరావు, పారశెల్లి తేజేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

శిల్లా కుటుంబానికి..

ఆమదాలవలస: పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శిల్లా రంగనాథం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుమారుడు గురునాథ్ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ గురువారం పరామర్శించారు.



ఆమదాలవలస: శిల్లా గురునాథ్ కుటుంబాన్ని ధర్మాన కృష్ణదాస్, చింతాడ రవికుమార్



సారవకోట: పాగోటి రాములు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ధర్మాన కృష్ణదాస్

పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి పొన్నాడ చిన్నారావు, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పొడుగు శ్రీనివాసరావు, పార్టీ ముఖ్య నాయకులు చీపురు కృష్ణ, ఆరంగి మురళి, కార్యకర్తలు కూన రామకృష్ణ, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.